

# ఊరువిడిచిన 'సిరి'

(గత సంచిక తరువాయి)

పులుసు గోపిరెడ్డి

ఓ అర్థ రాత్రి వేళ లచ్చుమ్మ చావిటిలో నులకమంచం వేసుకుని పడుకొని ఉన్న వేళ రంగదాసు వచ్చి అమాంతం కాళ్లపైన పడ్డాడు.

"అమ్మా! నువ్వే రచ్చించాలి. పురిటి నొప్పులతో తట్టుకోలేక మా ఆడది కిందమీదయితున్నది. చూడు చూడమని నిన్నతెల్లారి కట్టినే మా మాలపల్లి మంతరసాని నర్సక్క తన కూతురి కాడికి పొయ్యింది. అది ఉంటే నీ వంటి దేవతకు కట్టం కల్గించెటోడ్ని కాదు. ఆడదాని పేణాలు పొయ్యేటట్టున్నాయి. ఈ అద్దరేతిరి కాడ నువ్వు తప్ప ఇంకో దిక్కు లేదు మాకు. ఆ భగవంతుడు నీకు దయపుట్టించాలి. బిరానొచ్చి దాని పేణాలు కాపాడు తల్లీ, నాచరమం ఒలిచి నీకు చెప్పులు కుట్టిస్తా అంటూ ప్రాధేయపడ్డాడు.

ఆ పల్లెటూళ్లో పురుడు పోయగల మంత్రసానులిద్దరే. వారూ శిక్షణ పొందిన వారు కాదు. అనుభవంమీద నేర్చుకొన్నవారే. కానుపు కష్టమైనా, సుఖమైనా ఆధారడాల్సింది వారి మీదే. ఎనిమిది మైళ్లు పోతేగాని ఆస్పత్రి కనిపించదు. కార్లు, జీపులు ఊరిలోకి వచ్చే దారి లేదు. ఆ మాటకొస్తే ఆ రోజుల్లో పట్టణాల్లో సహితం కార్లున్న మహానుభావులు బహుకొద్దిమంది.

ఇక ఆ పల్లెసంగతి చెప్పేదేముంది? నులకమంచం తిరగేసి సవారీ చేసుకొని మనుషులు మోసుకుపోదామన్న అక్కడికి చేరేలోపల ప్రాణం గుటుక్కు మంటుంది. ఆ అర్థరాత్రి వేళ నొప్పులతో తల్లకిందులవుతున్న గర్భిణీ స్త్రీని ప్రాణాలతో అక్కడికి చేర్చడం అసాధ్యం.

ఆ సంగతి ప్రపంచ జ్ఞానం పుష్కలంగా ఉన్న లచ్చుమ్మకు బాగా తెలుసు

అంత తల్లడిల్లి పోతున్న దంటే పిండం అడ్డం తిరిగిందో ఏమో! సుకపెసవం అయితే మంచిదే. అంతా ఆ భగవంతండిదే బారం. పా పోయి చూద్దాం' అంటూ బయలుదేరింది.

లచ్చుమ్మ డెబ్బైకి చేరువలో ఉన్న వృద్ధస్త్రీ. ఆ అర్థరాత్రివేళ తన శరీర స్థితిని పట్టించుకోకుండా బయలుదేరడం పరులకు సాయపడుతూనే ఈ కాయం రాలిపోవాలి అన్న సంకల్పబలం! తనకేమైనా ఫర్వాలేదు సాటి మనిషి ప్రాణాలు కాపాడేందుకు

తనవంతు కృషి చేయాలి అనే దీక్ష!

సుఖప్రసవం జరగడానికి అన్ని విధాల అవకాశం ఉన్న సందర్భాలలో కూడ డబ్బుకు కక్కుర్తి పడి సిజేరియన్ ఆపరేషన్లు చేసి ఒక్కో చూలాలి నుండి పదివేలన్నా గుంజాలి అన్న ప్రవృత్తి గల వైద్యులున్న రోజులివి. కాగా అక్షర జ్ఞానం లేని మానవతామూర్తి లచ్చమ్మ!

మాలపల్లిలో రంగదాసు ఇంటి వద్ద చేరిన ఆడంగులు ఆందోళన చూస్తే అది సుఖప్రసవం కాదని అర్థం అయింది. ప్రేగులు తెగిపడే పురిటినొప్పులతో ఆ చూలింత చేసే ఆర్తనాదం గుడిసె గుమ్మం బయట అందరికి వినిపిస్తూనే ఉంది. లచ్చమ్మ ఏమాత్రం ఆలస్యం చేయకుండా గబుక్కున గుడిసెలో జొరబడింది. సాయానికి ఒకరిద్దరు ఆడంగులను లోనికి పిలిచింది.

గ్లవుజులవంటి చిన్న చిన్న పరికరాలు కూడా లభించనట్టి ఊరు అది. అందుబాటులో ఉన్న సబ్బుబిళ్ల నురుగు చేతులకు పట్టించుకొని గర్భస్థ పిండం పరిస్థితిని పరిశీలించింది.

'శిశువు అడ్డంతిరిగినట్టుంది కదే. తల గర్భసంచి దోరం కాడికొచ్చే ఉపాయం చూడాలి' అంటూ ఆడంగుల సాయంతో తన అనుభవాన్నంత రంగరించి పోసి ఆ చూలింతను ఎత్తి పట్టి భంగిమ మార్చి తిప్పుతూ ఓ గంటకు పైగా కష్టపడ్డాక కాన్పుకు అనువుగా గర్భ ముఖంలో శిశువుతల కన్పడ్డది. 'హమ్మయ్య, దీని ఆయువు గట్టిదిరా!' అంటూ అప్పటివరకు పడ్డ శ్రమ అంత మర్చిపోయి ఆనంద పారవశ్యంతో ఊపిరిపీల్చుకొంది.

'ఇంక పరవలేదు. అయిదు నిమిశాల్లో కానుపు అయిపోద్ది! శిశువు తల పట్టుకొని అవలీలగా బయటికి తీసి బొడ్డుకోసి ఆడంగుల కందించింది 'మిగిలిన పనులన్ని మీరు చూసుకోండి' అంటూ గుడిశనుండి బయట పడింది.

ఆ నిశీధిలో రంగదాసు అతి జాగ్రత్తగా నీడలా ఆమె వెంట నడిచాడు. నడిచాడు అనే దానికంటే ఏ క్షణంలో ఆ అలసిపోయిన వృద్ధ శరీరం తూలి నేలపైన పడుతుందో అన్న భయం గుండెను ముప్పిరి గొనగా తన గుండె చప్పుడు తానే వింటూ వెయ్యి కళ్లతో కాపు కాస్తూ ఇంటి దాకా ఆమెను అనుసరించాడు.

'తల్లీ ఓ పేణాన్ని కాపాడతానికి నీపేణాన్ని అడ్డంవేసిన మాలచ్చిమివి. నీరునం ఈ జనమలో తీరేదికాదు. ఈ ఊళ్లో ఏమున్నది తల్లీ! అంతా చీకటే. దీపంబుడ్డిలా నువ్వున్నావు. నువ్వుకూడ లేకుంటే మా బతుకుకేం గాను?'

'అంతా ఆ భగవంతుడు చూసుకుంటాడు లేరా!' అన గలిగింది ఆయాసం ఆపుకొంటూ.

'బగవంతుడున్నాడు. నువ్వు మాలపెల్లి కొచ్చి ఒక ఆడదానికి పేన బిచ్చపెట్టి ఓ కొత్త పేణాన్ని బూమ్మీదకి తెచ్చినవు. మా బగమంతుడివి నువ్వే. మాలపెల్లిలో కానుపు చేసొచ్చినవంటే మికులపోల్లు ఎంత యాగి చేస్తరో! మా బక్కపేనాలకోసం నువ్వెంత అవమానం బరించాల్సొత్తదో అని గుబులయితున్నది' అంటూ కృతజ్ఞతా భారంతో మాటలు తడబడుతుండగా పలికాడు.

'రంగదాసూ, ఇంక నువ్వు పోయి నీ పెళ్లం సంగతి చూసుకో' అంటూ చావిటిలో తన మంచం పైన వాలి పోయింది. రెండు గంటలసేపు నిద్రాదేవి ఒడిలో సేద దీరింది.

భళ్లున తెల్లవారింది. జన సంచారం మొదలైంది. ఊరిలో. బారెడు పొద్దెక్కినా లేవకుండ పడుండది. అడ్డమైన వాళ్లకు రేతిరనక పగలనక చాకిరి చేత్తుంటే ఒళ్లు ఊనం కాక ఏమయిద్ది? మంచాన బడితే సేవలు చేయలేక మేం చావాలి. అయినా చోద్దెంకాని ఆ మాల పెల్లికి పోయి కానుపు చేసొచ్చు ఉండేది? కుల పోల్లు ఈమెను మంతరసాని అంటుంటేనే కడుపులో డివినట్లయితున్నది. ఇప్పుడు ఇంక మాలపెల్లికి పోయి కానుపు చేసొచ్చిందంటె ఏమి చెప్పాలి. కులపోల్లలో తలెత్తుకొని తిరగల్గమా?' అంటూ ఓ పనస చదువుతూ మేల్కొలుపు పాడింది కూతురు తిరమలమ్మ.

"సుఖప్రసవం జరగడానికి అన్ని విధాల అవకాశం ఉన్న సందర్భాలలో కూడ డబ్బుకు కక్కుర్తి పడి సిజేరియన్ ఆపరేషన్లు చేసి ఒక్కో చూలాలి నుండి పదివేలన్నా గుంజాలి అన్న ప్రవృత్తి గల వైద్యులున్న రోజులివి. కాగా అక్షర జ్ఞానం లేని మానవతామూర్తి లచ్చమ్మ!"

ఆ మాటలు వినబడుతూనే ఉన్నాయి. కూతురునోట ఆ మాటలు రాడం మనస్సును బాగా గాయ పరిచింది.

ఒకసారి ఎప్పుడో కోపం వచ్చి 'మీ కంత కట్టమైతే కొడుకు కాడికి పోతలే' అన్నప్పుడు

'మేమిట్టి బతుకుతున్నమంటె నువ్వు పెట్టిన బిచ్చమే. నువ్వు లేకుంటే మేమేమయి పొయ్యేటోళ్లమో! మేం పేనాలతో ఉండమంటే మమ్మల్నిడిచిపెట్టి పోతననేమాట ఎన్నడనొద్దు' అంటూ బ్రతిమాలు కొన్న కూతురేనా ఈ మనిషి గుర్తుతెచ్చుకొని విస్తుపోయింది.

కొడుకు పట్టణంలో గొప్ప ఉద్యోగంలోనే ఉన్నాడు. వచ్చి తన వద్దనే ఉండమని చాలా సార్లు బ్రతిమాలాడు కూడా. కాని తాను ఆ ఊరి వదిలి కదల్లేదు. అది తాను పుట్టి పెరిగిన ఊరు. అంతే కాదు భర్త ఎంత వద్దని వారించినా కూతురును తమ్ముడికే ఇచ్చి చేసింది. భర్త చనిపోయాక తన శక్తి యుక్తులన్నీ ధార పోసి ఇంతకాలం కూతురు కుటుంబానికి సేవ చేస్తూనే ఉంది. ఊరిపైగల మక్కువ, కూతురి కుటుంబంపైన గల మమకారం ఆమెను ఆ ఊరువదిలి పోనివ్వలేదు.

ఊరిలో తనకు గల రెండెకరాల పొలం, ఇల్లు కూడ కూతురే అనుభవిస్తోంది. అలాంటిది ఆ కూతురునోట అంత కటువైన మాటలు వినడం!

భరించలేని బాధ కలిగింది.

మంచం మీంచీ లేచి పనులు చేసుకొన్నాదేగాని మనస్సుకైన గాయం కెలికేస్తూనే ఉంది. ఆ రోజు భోజనం కూడ సయించలేదు. నామకార్థం రెండు మెతుకులు మ్రింగి చేయి కడుక్కొంది. రోజంతా ఆలోచిస్తూనే కూర్చుంది.

నేన్జేసిన తప్పేంది? ఆడదానికి కానుపు అనేది ఇంకో పేణాన్ని బూమిమీదికి తెచ్చిటందుకు బగవంతుడు పెసాదించిన వరం. అయినా చూలాలికిది మరో జననమే. కానుపప్పుడు అనుబయించే కట్టం చెప్పతరం కాదు. ఆడమనిసి లేకుంటే సుస్టే లేదు. సుస్టికి మూలమయిన ఇల్లాలికి పురిటప్పుడు అంత కట్టం ఎందుకుపెట్టిండో ఆ బగమంతుడు? సాయం చేత్తం

# హాస్యయోగా



లాఫ్టర్ క్లబ్ ఇంటర్నేషనల్ సంస్థాపకుడు డాక్టర్ మదన్ కటారియా. నవ్వు అనే మహమ్మారిని ప్రపంచమంతా ప్రచారం చేస్తున్నాడు. నవ్వు –నవ్వించు అన్నాడో సినీకవి. మనం నవ్వుతూ, నవ్విస్తూండాలి. నవ్వుకరువైన ఈ రోజుల్లో లాఫ్టర్ క్లబ్స్ ఏర్పడ్డాయి. మన దేశంలో 1300 ఇలాంటివి, ఇతర దేశాల్లో 700 పైగా ఉన్నాయి. 13 మార్చి 1995లో కేవలం 5 గురు మెంబర్స్‌తో మొదలైంది. ప్రతివ్యక్తి 15 నించి 20 నిముషాలు చిటికెలేస్తూ నవ్వుతూ కేరింతలు కొట్టాలి. ఈయన 7 సెగ్మెంట్స్‌గా విభజించారు లాఫింగ్ క్లబ్‌ని యోగాసనాలు, ప్రాణాయామం, హాస్యయోగం ఉంటాయి. ఆపైన నవ్వుతుండాలి. రోజుకి 300 –400 సార్లు నవ్వాలి. పిల్లల్లా ఆడిపాడాలి. తాము ఏడుస్తున్నట్లు అభినయిస్తూ నవ్వించటం ఇంకో పద్ధతి. క్లబ్‌లో నోరారా మనసారా నవ్వేవారు ఇంటికి రాగానే చిరాకు పడ్తారుట కూడా. నవ్వటం మన స్వభావంగా మారాలి. ప్రపంచ హాస్య దినోత్సవం మే నెల మొదటి ఆదివారం జరుపుతున్నారు. ఇక క్లబ్బుల ఏర్పాటు నిర్వహణకి అస్సలు డబ్బుతో పనేలేదు సుమా!

- శాంతిశ్రీ

---

నేరమయిద్దా?'

'పురుడు పోయటం పేణం పొయ్యిట మసుమంటిపని ఎరకలామె, చాకలామె, మంగలామె, మాతరమే కానుపులు చేయ్యాలని ఎక్కడుంది? బస్తీల్లో పెద్ద పెద్ద సదువులు సదివిన డాకటర్లు, నరుసులు ఈపనిచేత్తరు. ఇది ఈనమైన పనెట్లయిద్ది?

'మంతరసాని పని చేసేవోళ్లు సమయానికి ఊళ్లో లేకుంటే నొప్పులతో ఆడమనిసి చావలసిందేమో? ఇది నాయమా?'

'బగమంతుడందరికి సమానంగనే పేణం పోస్తడు, కాలం తీరంగనె తీసకపోతడు. ఉన్నోడి పేణం, పేదోడి పేణం, గొప్పకులపోడి పేణం, తక్కువ కులపోడి పేణం అనే తేడాలుంటాయా?'

'తిరమలమ్మకు నేనీ పనిచెయ్యిట మిట్టం లేదు. ఇప్పుడింత కటినంగా మాట్లాడిన కూతురు ముందు ముందోంత రాద్దాతం తీత్తదో? నేనైతె కట్టంలో ఉన్న మనిసికి సాయం చెయ్యకుండుండలేను' అని తర్కించుకొని ఓ నిర్ణయానికి వచ్చింది.



అలజడికి గురైన తన మనస్సులోని ఆలోచనలు బాగా మరిగ కాగి కుతకుతలాడుతున్న నీటిపై తేలిన బుడగల వలె ఎగసిపడుతుండగా చావిటికి అల్లంత దూరంలో ఉన్న కుడితి తొట్టిపైకి పోయింది దృష్టి. తొట్టి అంచుపై నడుస్తున్న కప్ప ఒకటి ఎగురుతూ వచ్చిన ఈగను నోట కరుచుకొనే ప్రతయత్నంలో జారి తొట్టిలో పడి కుడితిలో గిలగిల కొట్టుకుంటోంది. ఈ కప్పలా సంసార జంఝాటంలో పడి కొట్టుకొంటూ బ్రతికే జీవితం తనకు అక్కరలేదు. చిక్కి శిధిలమై పోతూ చింకి పాతలా తయారైన తన శరీరం త్వరలో రాలిపోవాలి. మరో జన్మంటూ ఉంటే కొండవాడల వెంట కఠినాతి కఠిన శిలల వత్తిడిని సహితం తట్టుకొంటూ మార్గ మధ్యంలో అడ్డంగా తగిలే కాలుష్యాన్ని కడిగేస్తూ అమృత ప్రాయమైన స్వచ్ఛ జలాలతో స్వేచ్ఛగా పారుతూ పరీవాహక ప్రదేశాలలోని పొలాలను సారవంతం చేస్తూ సశ్యశ్యామల మొనర్చే ప్రవాహంలాంటి జీవితాన్ని ప్రసాదించమని పరమశక్తిమంతమైన ఆపరమేష్ఠిని కోరు కొంటుంది.

లో కోత్తరమైన ఇలాంటి ఆలోచన మదిలో మెదలగా బాధ తప్త హాస గీచిక ఒకటి పెదాలపై తారసలాడింది.

అంతవరకు ఓ విధమైన సుఖాన్ని అందించిన ఆ నులకమంచం ఓ ముళ్ల పానుపులా కనుపట్టగా దిగ్గున లేచి ఆ నిశీథిలో పయనమైంది.

తల్లి ఊరు విడిచి ఎక్కడికో పోయిందన్న వార్త బస్తీలో ఉన్న కొడుక్కి చేరింది. ఆఘ మేషాల మీద పయనమై మిట్ట పాలెం చేరాడు. 'ఏమైంది?' అన్న జవాబురాని ప్రశ్న తనను చికాకు పెడుతూనే ఉంది.

మనసంతా ఉద్విగ్న పూరితమైన కల్లోల భరితం కాగా వర్షించడానికి సిద్ధంగా ఉన్న మేఘునివలే కంటి పొరలని కమ్ముకుని ఉన్న అశ్రువులు ధార కట్టేందుకు త్వరపడుతున్నాయి.

తడితో గోడకు తగిలించిన తల్లి దండ్రుల పటం మీదికి పోయింది. తడమగానే తీవ్రమైన వర్షోధృతిని తట్టుకోలేక కట్టలు తెగి ప్రవహించే చెరువు నీరులా నయనాశ్రువులు ధారకట్టాయి.

తిరునాళ్లలో తీయించుకుని తన తల్లి పటం వెనుక భద్ర పరచిన 'పుటువ' చేతికి తగిలింది.

ఆ ఫోటోకు నాలుగు కోణాలలో కాటుక మసి అంటించి ఉంది.

అది చూచిన బంధు జనం లచ్చమ్మ కనిపించని తీరాలకు కదిలిపోయింది అంటూ ఒక్కసారిగా ఘొల్లుమన్నారు.